# ఆకాశవాణి విజయవాడ కేంద్రం

## ప్రాంతీయ వార్తా విభాగం

## **ప్రాంతీయ వార్తలు**

**తేది : 08-12-2025** **సమయం : 1.20 గంటలు**

---

# ముఖ్యాంశాలు

1. **వందేమాతరం 150 సంవత్సరాల కార్యక్రమం దేశ స్వాతంత్ర్య చరిత్రను స్మరించుకునేందుకు గొప్ప అవకాశం అని ప్రధానమంత్రి నరేంద్రమోదీ పేర్కొన్నారు.**

2. **ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రియల్ టైం గవర్నెన్స్ -ఆర్టీజీఎస్ పై ఈ రోజు సమీక్ష నిర్వహిస్తారు.**

3. **తిరుపతి నుంచి షిర్డీకి వెళ్లే తిరుపతి-సాయినగర్ షిర్డీ ఎక్స్‌ప్రెస్ రైలును రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ రేపు దృశ్య మాధ్యమం ద్వారా ప్రారంభించనున్నారు.**

4. **మచిలీపట్నంలో 10 కోట్ల రూపాయల వ్యయంతో రహదారుల అభివృద్ధి పనులను చేపడుతున్నామని గనులు భూగర్భ వనరుల శాఖ మంత్రి కొల్లు రవీంద్ర వెల్లడించారు.**

5. **హస్తకళలను ప్రోత్సహించేందుకు "జాతీయ హస్త కళల వారోత్సవాల"ను నిర్వహిస్తున్నామని రాష్ట్ర హస్త కళల అభివృద్ధి సంస్థ ఛైర్మన్ పి.హరిప్రసాద్ తెలిపారు.**

==========================

జాతీయ గేయం వందేమాతరం 150వ వార్షికోత్సవం సందర్భంగా లోక్‌సభలో ఈ రోజు చర్చను నిర్వహిస్తున్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చర్చను ప్రారంభిస్తూ ప్రసంగించారు. బంకిం చంద్ర ఛటర్జీ రాసిన వందేమాతరం గేయం స్వాతంత్ర్య ఉద్యమానికి బలాన్ని,స్ఫూర్తినిచ్చిందని అన్నారు. స్వాతంత్ర్యం అనే ఆకాంక్షను నెరవేర్చడంలో ప్రజలను ప్రేరేపించినశక్తి వందేమాతరం అని ప్రధానమంత్రి అన్నారు. వందేమాతరం గేయాని స్మరించుకోవడం సభలోని సభ్యులందరికీ దేశప్రజలకు గౌరవమని కొనియాడారు. వందేమాతరం 150 సంవత్సరాల కార్యక్రమం దేశ స్వాతంత్ర్య చరిత్రను, వైభవాన్ని గుర్తు చేసుకునేందుకు ఒక గొప్ప అవకాశం అని ప్రధానమంత్రి తెలియజేస్తూ,

వాయిస్ 32 సెకన్లు

--------------------------

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రియల్ టైం గవర్నెన్స్ -ఆర్టీజీఎస్ ఈ రోజు సమీక్ష నిర్వహిస్తారు. అమరావతిలోని రాష్ట్ర సచివాలయంలో జరిగే ఈ సమావేశంలో ఆర్టీజీఎస్ ద్వారా ప్రభుత్వ

కార్యకలాపాల పర్యవేక్షణ, ప్రజలు ప్రభుత్వం మధ్య సమాచార అనుసంధానం, ప్రజల నుంచి అందే ఫిర్యాదులను పరిష్కరించడానికి, ఆర్టీజీఎస్ ద్వారా పాలనలో పారదర్శకత వంటి అంశాలపై ముఖ్యమంత్రి చర్చిస్తారని అధికారులు తెలిపారు.

ఇక తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వం ఈరోజు నుంచి రెండు రోజుల పాటు నిర్వహిస్తున్న "తెలంగాణా రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ 2025" కు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సదస్సు తెలంగాణా రాష్ట్ర అభివృద్ధికి, పురోగతికి, ఆవిష్కరణలకు వేదిక కావాలని ఆకాంక్షిస్తున్నానని సామాజిక మాధ్యమం ఎక్స్ వేదికగా పేర్కొన్నారు.

---------------------------

తిరుపతి నుంచి షిర్డీకి వెళ్లే తిరుపతి–సాయినగర్ షిర్డీ ఎక్స్‌ప్రెస్ రైలును రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ రేపు దృశ్య మాధ్యమం ద్వారా ప్రారంభిస్తారని గుంతకల్లు రైల్వే డివిజన్ అడిషనల్ మేనేజర్ సుధాకర్ తెలిపారు. తిరుపతిలో ఈ రోజు ఆయన మాట్లాడుతూ, రేపు ఉదయం 9గంటలకు తిరుపతి స్టేషన్‌లో జరిగే ఈ కార్యక్రమంలో రాష్ట్ర మౌలిక సదుపాయాల శాఖ మంత్రి బి.సి. జనార్ధన్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరు కానున్నారని తెలియజేస్తూ...

వాయిస్ 23 సెకన్స్

---------------------------

సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమల కోసం సాంకేతికత, వినూత్న ఆవిష్కరణలు, మేధోసంపత్తి హక్కులపై అవగాహన కల్పించేందుకు రేపు 9న కార్యశాల నిర్వహించనున్నట్లు సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమల శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు. జాతీయ పరిశోధన అభివృద్ధి సంస్థ –ఎన్ఆర్‌డీసీ, ఏపీఎంఎస్ఎంఈ డెవలప్‌మెంట్ కార్పొరేషన్‌లు ఈ కార్యశాలను సంయుక్తగా నిర్వహిస్తాయని పేర్కొన్నారు.'టెక్నాలజీ ట్రాన్స్‌ఫర్, కమర్షియలైజేషన్ ద్వారా ఎంఎస్ఎంఈలు, స్టార్టప్‌లను బలోపేతం చేసే అంశంపై గుంటూరు జిల్లా మంగళగిరిలోని రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్‌లో కార్యశాల ఉంటుందని, తెలిపారు.

---------------------------

కృష్ణా జిల్లా మచిలీపట్నంలో 10 కోట్ల రూపాయల వ్యయంతో రహదారుల అభివృద్ధి పనులను చేపడుతున్నామని గనులు భూగర్భ వనరుల శాఖ మంత్రి కొల్లు రవీంద్ర తెలిపారు. మచిలీపట్నంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక ప్రజా దర్బార్ ను మంత్రి నిన్న నిర్వహించి ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు. అనంతరం ఆయన పాత్రికేయులతో మాట్లాడుతూ,

వాయిస్ 33 సెకన్లు

---------------------------

విద్యార్థులలో సృజనాత్మకతను పెంపొందించడానికి స్మార్ట్ ఇండియా హ్యాకథాన్ వంటి కార్యక్రమాలు ఎంతో దోహదం చేస్తాయని విక్రమ సింహపురి విశ్వవిద్యాలయ ఉప కులపతి ప్రొఫెసర్ ఏ.శ్రీనివాసరావు అన్నారు. స్మార్ట్ ఇండియా –2025 సాఫ్ట్ వేర్ ఎడిషన్ గ్రాండ్ ఫినాలేను ఒంగోలులోని స్థానిక ఇంజనీరింగ్ కళాశాలలో ఆయన ఈ రోజు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఢిల్లీలోని ఏఐసీటీఈ ప్రధాన కార్యాలయం నుంచి హ్యాకథాన్ ప్రారంభ కార్యక్రమంలో విద్యార్థులు పాల్గొన్నారు. అనంతరం శ్రీనివాసరావు మాట్లాడుతూ, విద్యార్థులు తమ

నైపుణ్యాలను ప్రదర్శించడానికి హ్యాకథాన్ ఒక మంచి వేదిక అని తెలిపారు.

----------------------------

హస్తకళలను ప్రోత్సహించేందుకు ఈ రోజు నుంచి ఈ నెల 14వ తేదీ వరకు "జాతీయ హస్త కళల వారోత్సవాల"ను నిర్వహిస్తున్నామని రాష్ట్ర హస్త కళల అభివృద్ధి సంస్థ ఛైర్మన్ పి.హరిప్రసాద్ తెలిపారు. విజయవాడలో హస్త కళల వారోత్సవాలను ఆయన ఈ రోజు ప్రారంభించారు.

వాయిస్ 29 సెకన్లు

----------------------------

కడప నగరపాలక సంస్థ మేయర్ ఎన్నిక కోసం జిల్లా జాయింట్ కలెక్టర్ ఆదితి సింగ్ నిన్న నోటిఫికేషన్ జారీ చేశారు. ఈ నెల 11వ తేదీ ఉదయం 11 గంటలకు కార్పొరేషన్ కార్యాలయంలో కార్పొరేటర్లు, ఎక్స్ అఫీషియో సభ్యులు ప్రత్యేక సమావేశానికి హాజరు కావాలని నోటిఫికేషన్‌లో పేర్కొన్నారు. సురేష్ బాబు మేయర్ పదవి నుంచి తప్పుకోవడంతో మరో 5 నెలల్లో పాలకవర్గం పదవీకాలం గడువు ముగుస్తున్న నేపథ్యంలో నగరంలో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టేందుకు తీర్మానాలు అవసరం కావడంతో మేయర్ ఎన్నిక అనివార్యమైంది.

----------------------------

ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో వచ్చే ప్రతి అర్జీని సకాలంలో పరిష్కరించేలా చర్యలు తీసుకుంటున్నామని అనంతపురం జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ తెలిపారు. అనంతపురం కలెక్టర్ కార్యాలయంలో ఈ రోజు నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో ఆయన పాల్గొని అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అర్జీలను నిర్దేశించిన గడువు లోపు పరిష్కరిస్తున్నామని అన్నారు. వచ్చిన దరఖాస్తులను సంబంధిత శాఖలకు పంపి, పరిష్కారానికి కరీషి చేస్తున్నామని కలెక్టర్ పేర్కొన్నారు.

----------------------------

ఆంధ్రప్రదేశ్ యానాం దిగువ ట్రోపో ఆవరణములో ఈశాన్య దిశగా గాలులు వీస్తున్నాయని అమరావతి వాతావరణ కేంద్రం తెలిపింది. దీని ప్రభావంతో రానున్నమూడు రోజుల పాటు పొడి వాతావరణం కొనసాగుతుందని వాతావరణ శాఖ అధికారి ఎల్ లక్ష్మి తెలియజేశారు.

=====================